# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

- కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్


పెంబి : బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్


ఖానాపూర్ రూరల్ :ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్

పెంబి, అక్టోబర్ 22: రానున్న ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం దుర్గామాత నవరాత్రోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రం నుంచి లోతోర్యతండా గ్రామం వరకు బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్, సుధాకర్, మహేందర్, తానాజీ, బీఆర్ఎస్ నాయకులు బడుగు మల్లేశ్, భూక్యా గోవింద్, బానవత్ విలాస్, సుతారి మహేందర్, కొడగంటి నర్సయ్య, ధర్మేందర్, పరుశురాం, భూమాగౌడ్, గాండ్ల శంకర్, బోసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్, అక్టోబర్ 22: మండలంలోని రేవోజీపేట, మున్యాల, దస్తురాబాద్ గ్రామాల్లో కొలువుదీరిన దుర్గామాతలను ఆదివారం ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు ఆశ్వీరచనం అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి కండువాను కప్పి సన్మానించారు. జడ్పీటీసీ సంతపురి శారదా శ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్, పీఏసీఎస్ చైర్మన్ రామడుగు రమేశ్ రావు, సర్పంచులు నిమ్మతోట రాజమణిశివయ్య, దుర్గం శంకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ముడికే ఐలయ్య యాదవ్, అర్గుల రాజనర్సయ్య, నాయకులు దాసరి సుధాకర్, కొక్కుల రాజేశం, ఎండపెల్లి గంగన్న, బొమ్మెన గోపి, కమలాకర్ గౌడ్, నర్సయ్య, పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ జెండా ఎగురాలి**

ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 22: ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ఖానాపూర్ మండలంలోని (కె) బావాపూర్ గ్రామంలో అదివారం ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల క్రితం గ్రామాలన్ని అంధకారంలో ఉన్నాయని, తెలంగాణ వచ్చాక అబివృద్ధిలో కళకళ లాడుతున్నయన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గ్రామాల్లో మరింత అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులను కోరారు. ఎంపీపీ అబ్దుల్ మోహిద్, సర్పంచ్ బీర్ల లక్ష్మీనర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్, నాయకులు కుతుబుద్దీన్, రాజగంగన్న, దాసరిగొండ మల్లయ్య, టేకు మధు, సీర్ల రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు

**యువత క్రీడల్లో రాణించాలి**

కడెం, అక్టోబర్ 22: యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. కడెం మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ (కడెం క్రికెట్ లీగ్) కేపీఎల్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కడెం మండలకేంద్రానికి చెందిన ఫరీద్ అహ్మద్ (బాబు) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, ఆయన స్మారకార్థం పోటీలు నిర్వహించారు. విజేత జట్టుకు రూ. 15 వేలతో పాటు, కప్, మెడల్స్ అందశారు. రన్నర్‌కు రూ. 10 వేలతో పాటు కప్, మెడల్స్ అందజేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చెందిన మాదిడి పూర్ణచందర్‌రావు ఈ నగదును అందజేశారు. ఎంపీపీ అం థోని అలెగ్జాండర్, జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కొండపురం అనూష, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు రఫీక్‌హైమద్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గోళ్ల వేణుగోపాల్, నాయకులు జడ ఇందూర్‌నేత, కొండాపురం లక్ష్మణ్, పీడీ వెంకటరమణ, ఆకుల లచ్చన్న, కొప్పుల లచ్చన్న, ఆజాం, పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, పాలకుర్తి కృష్ణ, నిర్వాహకులు పూస శ్రీరాం, గౌసోద్దిన్, జాడి నర్సయ్య, షఫీయోద్దీన్, తదితరులున్నారు.


రిషితను సన్మానిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

# నిర్మల్ జిల్లాకే గర్వకారణం

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- మిస్ క్వీన్ అఫ్‌ది వరల్డ్ రిషితకు సన్మానం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 22: మిస్ క్వీన్ ఆఫ్ ది వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొని రన్నరప్‌గా నిలిచిన నిర్మల్ పట్టణానికి చెందిన తిరునగరి రిషిత దేశంతో పాటు జిల్లాకే వన్నెను తీసుకువచ్చిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.మిస్ క్వీన్ ఆఫ్ ది వరల్డ్ రన్నరప్ అవార్డు అందుకొని నిర్మల్‌కు వచ్చిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని మారుతి ఇన్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఆమెను ఘనంగా సన్మానించారు. ఎంచుకున్న మార్గంలో కఠిన సాధన చేస్తే ప్రతి ఒక్కరూ తప్పక విజయం సాధిస్తారని అన్నారు. ఇందుకు రిషితనే ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రానున్న రోజున్న మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం క్లిమామ్ వ్యవస్థాపకురాలు అల్లోల దివ్యారెడ్డి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ఆమెను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్, రాజేంధర్, చనిగారపు నరేష్ తదితరులున్నారు.

**సీడీఆవిష్కరణ**

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 22: వెన్నెల డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఏ ధన్‌రాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ జయహో ఇంద్రన్న పాటల సీడీని ఆదివారం శాస్త్రీనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంద్రన్న చేసిన అభివృద్ధిని వివరిస్తూ పాటల సీడీని రూపొందించిన ధన్‌రాజ్‌ను అభినందించారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో అల్లోల మురళీధర్ రెడ్డి, శనిగారపు నరేశ్, విలాస్, తదితరులున్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

సోన్, అక్టోబర్ 22: నిర్మల్ మండలంలోని అనంతపేట్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సమక్షం లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పదేళ్లలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై, మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. 30 మంది పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, నీలాయిపేట్ సర్పంచ్ సూరపు సాయన్న, మాజీ సర్పంచ్ గాండ్ల విలాస్, నాయకులు మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, తదితరులున్నారు.


కుభీర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

# మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి

కుభీర్, అక్టోబర్ 22: వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌దే విజయమని ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి అన్నారు. కుభీర్ మండలం సిర్పెల్లి(3) గిరిజన తండాలో ప్రజాదీవెన ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రతన్ ఆడే, క్రాంతి అధ్వర్యంలో మాజీ సర్పంచ్ విజయ్, సహకార సంఘం మాజీ చైర్మన్ గులాబ్‌తో సహా ఆయా పార్టీలకు చెందిన వందకు పై గా గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకుల మా యమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఆంజనేయస్వామి, సేవాలాల్ మహారాజ్, జగదాంంబ ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నిల అనిల్, ఉపాధ్యక్షుడు దొడ్డికింది సాయిప్రసాద్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ సుదాం, వైస్ ఎంపీపీ ఎస్‌కే మొహియుద్దీన్, సహకార సంఘం చైర్మన్ రేకుల గంగాచరణ్, బీఆర్ఎస్ జిల్లా ప్రధా న కార్యదర్శి తూము రాజేశ్వర్, భైంసా, కుభీర్ ఏఎంసీ మాజీ చైర్మన్లు పిప్పెర కృష్ణ, కందూరి సంతోష్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహా న్, సహకార సంఘం మాజీ చైర్మన్ దొంతుల రాములు, శ్యాంరావు, పాల్గొన్నారు.

భైంసా, అక్టోబర్ 22 : పట్టణంలోని గట్టుమైసమ్మ ఆలయంలో ఆదివారం ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేశ్ మాశెట్టివార్, కిసాన్ గల్లి మాజీ సర్పంచ్ కుంట రాజలింగు, కోర్వ చిన్నన్న, కాండ్లి సాయినాథ్, ఆలయ కమిటీ సభ్యులు గట్టు, శంకర్, పోశెట్టి తదితరులున్నారు.

# బీఆర్ఎస్‌తోనే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- బోథ్‌ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే
- ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

తాంసి, అక్టోబర్ 22: రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని గోట్కూరి, ఈదుల్లా సవర్గాం, బండల్ నాగపూర్ గ్రామాల్లో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి ఆదివారం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అనిల్ జాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. గోట్కూరి నుంచి ఈదుల్లా సవర్గాం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్‌కు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. బోథ్ నియోజకవర్గంలో అభివృద్ధి ఘనత కూడా సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈదుల్లా సవర్గాంలో ప్రజల సమస్యలను తెలుసుకొని గెలిచాక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించాలని పిలుపునిచ్చారు. దుర్గామాతల వద్ద స్థానిక నాయకులతో కలిసి పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు తాటిపల్లి రాజు, కుమ్ర సుధాకర్, ఎంపీపీ సురకుంటి మంజులా శ్రీధర్ రెడ్డి, సర్పంచ్‌లు స్వప్న రత్నప్రకాశ్, మునేశ్వర్ భరత్, సదానందం, వెంకన్న తూర్పుబాయి యశ్వంత్, అలాలి జ్యోతి నర్సింగ్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ రెడ్డి, మహేందర్, అరుణ్‌కుమార్, రజినీకాంత్ రెడ్డి, అశోక్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.


తాంసి: మాట్లాడుతున్న బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్

**బీఆర్ఎస్సే రావాలి**

భీంపూర్, అక్టోబర్ 22: రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్సే రావాలని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామంలో శారద, దుర్గామాతలను ఆయన డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , జడ్పీటీసీలు కుమ్ర సుధాకర్, తాటిపెల్లి రాజు, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్నతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. మహా అన్నదానంలో పాల్గొన్నారు. అనిల్‌జాదవ్ మాట్లాడుతూ రైతులు, మహిళలు , అన్ని వర్గాలకు అవసరమైన పథకాల అమలు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. పిప్పల్‌కోటిలో దేవీ పూజలు, అన్నదానంలో ముస్లింలు పాల్గొనడం మత సామరస్యతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కేమ కళ్యాణి, మడావి లింబాజీ, పెండెపు కృష్ణయాదవ్, ఉపసర్పంచులు దొంతుల సుభాష్, జాదవ్ రవీందర్, నాయకులు మార్సెట్టి అనిల్, ఆకటి నరేందర్‌రెడ్డి , జీ నరేందర్, షేక్ అఫ్రోజ్, కునార్పు వినోద్, వివిధ గ్రామాల ప్రజలు ఉన్నారు.